**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ : 06.11.2017.**

# హెల్మెట్ లేకపోవడం వలన రోడ్డు ప్రమాదంలో తలకు గాయమై ప్రాణాలు కోల్పోయిన ఫైనాన్స్ వ్యాపారి

గత కొద్ది రోజులుగా విజయవాడ నగరం నందు హెల్మెట్‌ను ధరించుట వలన రోడ్డు ప్రమాదం సంభవించినప్పుడు తమ ప్రాణాలు రక్షించు కోవచ్చునని అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వలన వాహనచోదకులు వారి గమ్య స్థానానికి సురక్షితంగా చేరుకోవచ్చని అదేవిధంగా హెల్మెట్‌పై నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్‌లు ప్రజల రక్షణ కోసమేననని, హెల్మెట్ లేకుండా వాహనాలను నడుపుతున్న వారిని ఆపి హెల్మెట్ ధరించాలి అని హెల్మెట్ యొక్క ఆవశ్యకతను తెలియజేయడం జరుగుతున్నది.

ఈ క్రమంలో విజయవాడ నగరం నందు ఏదో ఒక ప్రాంతంలో జరుగుతున్న రొడ్డు ప్రమాదాలు గురించి విశ్లేషిస్తే ఎక్కువ మంది తలకు గాయమై మృతి చెందడం జరుగుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు, విజయవాడ నగరమందు సురక్షిత మరియు ప్రమాద రహిత ప్రయాణం అదే విధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు నగర పోలీస్ శాఖ పలు చర్యలు తీసుకుని వాటిని అమలు చేయడం జరుగుతోంది.

ది.05.11.2017వ తేది విజయవాడ, ముత్యాలం పాడుకు చెందిన మద్దా రాజేష్ (35) మోటార్ ఫైనాన్స్ వ్యావపారం చేస్తాడు. రాత్రి తన మోటారు సైకిల్‌పై ఇంటికి వెళ్ళుతూ సుమారు 9.30 గంటల సమయంలో టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి యర్రకట్ట, రైల్వేబ్రిడ్జ్‌పై తనకు ఎదురుగా వస్తున్న మోటారు సైకిల్ అతని హ్యాండిల్ తగలటం వలన క్రిందపడిపోవడం జరిగింది. ఈ క్రమంలో రాజేష్ తలకు గాయం అవ్వడం వల వెంటనే హాస్పటల్‌కు జాయిన్ చేయగా చికిత్స పొందుతూ మద్దా రాజేష్ (35) మృతి చెందడం జరిగింది. హెల్మెట్ ధరించక పోవడం వలన తన విలువైన ప్రాణాలను పోగొట్టుకొవడం జరిగింది.

ఈ సందర్భంగా విజయవాడ లా & ఆర్డర్ 2 డిసిపి శ్రీ కాంతీ రాణా ఐపిఎస్ గారు మాట్లాడుతూ... హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించి ఉంటే తమ విలువైన ప్రాణాలను కాపాడుకుని బయటపడే వారని డిసిపి గారు విచారం వ్యక్తం చేశారు.

-- xx --